క్లుప్తంగా

ఆలయంలో ఆరుద్ర పూజలు



కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి శివారులో గల శ్రీదత్తకోటి లింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేక పూజలు నిర్వహించారు. పరమశివుడి జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆలయంలో గల శివలింగానికి అర్చకులు పాలాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. జ్ఞానాంబికాదేవి సమేత కోటి లింగేశ్వరస్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేసి అనంతరం ఏకాదశ రుద్రాభిషేకం, వివిధ రకాల పూజ ద్రవ్యాలతో అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా పూజలు చేసి మహామంగళహారతి సమర్పించారు. ఆలయానికి ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో చేరుకుని ఆలయంలోని శివలింగానికి పాలాభిషేకం చేస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమం అనంతరం నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడంతో పాటు అన్నదానం చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఖిల్లాఘనపురం: మండలంలోని ఆగారం గ్రామానికి చెందిన గౌసియా బేగం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మున్నూరు జయకర్ గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసానిచ్చారు. కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణయ్య, ఖాజామైనోద్దీన్, కుర్మయ్య, కోరమోని మల్లేష్, రామకృష్ణ గౌడు, బీరయ్య, గోపాల్‌గౌడు, గోవర్ధన్ , రాజు, వట్టెం రాజు, మొగిలయ్య, మన్యం, శ్రీనివాస్, బాల్‌చందర్, ఖాదర్, మల్లేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: జొన్నలబొగుడ గ్రామానికి చెందిన సూర్యరవిందర్‌గౌడ్ ఇటీవల మృతిచెందాడు. మండల కౌండిన్య దళ కమిటీ అధ్యక్షుడు ఉదయ్‌గౌడ్ ఆదివారం బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. భరత్‌గౌడ్, రవిందర్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, చంద్రశేకర్‌గౌడ్, సత్యంగౌడ్, శివశంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆశయాల కోసం పని చేస్తేనే నిజమైన నివాళి



వీపనగండ్ల: సీపీఎం సిద్ధాంతాల కోసం అహర్నిశలు పనిచేసి, పేదల కష్టాల్లో పాలుపంచుకున్న నాయకులు మరణిస్తే, వారి ఆశయాల కోసం పనిచేసినప్పుడే వారికి నిజమైన నివాళి అర్పించిన వారం అవుతామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. ఆదివారం బొల్లారంలో సీపీఎం నాయకులు రాములు ఇటీవల మృతిచెందగా.. ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాములు విద్యార్థి ఉద్యమంతో పాటు ట్రేడ్ యూనియన్ ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించడంతో పేద ప్రజలకు అండగా నిలిచినవారం అవుతామన్నారు. కేంద్రంలోని దర్యాప్తు సంస్థలను ఉపయోగించి, బీజేపీకి వ్యతిరేకంగా పనిచేసే వారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. హిందూ ముస్లింల మధ్య తగాదాలు సృష్టించి ఓట్లు రాబట్టాలని చూస్తున్న బీజేపీ విధానాలను ప్రతిఒక్కరూ ప్రతిఘటించాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణజ్యోతి, జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, సీనియర్ నాయకులు రాంరెడ్డి, నాగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, పుట్ట ఆంజనేయులు, లక్ష్మి, మేకల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించటమే సామాజిక ధ్యేయం

పాన్‌గల్: రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లి, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బార్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని రేమద్దులలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రమాదంలో పడిందని మోదీ రాజ్యాంగం మార్చకుండానే తూర్పు పొడుస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని నేతలు నిసిగ్గుగా ప్రకటిస్తున్నారన్నారు. ఈ స్థితిలో దేశాన్ని కాపాడుకోవాలని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని ఎన్నికల్లో బీజేపీని ఓడించాలన్నారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐద్వా మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అరుణజ్యోతి అన్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో భగత్, చంద్రశేఖర్, మల్లేష్, వెంకటయ్య, బాలకిషన్, వెంకటయ్య, ఖాజా, భాస్కర్‌గౌడ్, గిరిబాబు, లక్ష్మయ్య, వెంకటేష్, కాశీనాథ్ పాల్గొన్నారు.



మదనాపురంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



పాన్‌గల్‌లో..



పామిరెడ్డిపల్లిలో..

అంబేడ్కర్ ఆలోచనలు దేశానికే దిక్సూచి

సాక్షి, నెట్‌వర్క్: అంబేడ్కర్ ఆశయాలు దేశానికే దిక్సూచి లాంటివని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్‌పర్సన్ సుఖేశిని, టీపీసీసీ రాష్ట్ర గీత కార్మిక సంఘం చైర్మన్ కేశం నాగరాజుగౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్ ఖాన్, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ఆదివారం ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా, దళిత సంఘాలు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ అంబేడ్కర్ కృషితోనే నిమ్న వర్గాల వారికి సమాజంలో గౌరవం దక్కుతుందన్నారు. నిమ్న వర్గాలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. యువత అంబేడ్కర్ ఆశయాలను పునికిపుచ్చుకొని సమసమాజ స్థాపనకు ముందుకు నడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి జెడ్పీటీసీలు కష్ణయ్య, జగదీష్, మహేష్, కోటేష్, నాగేందర్, వెంకటస్వామి, మాజీ సర్పంచు వెంకటస్వామి, రాజశేఖర్‌గౌడ్, సితార వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ, కళావతమ్మ, రమేష్, వెంకటేష్‌నాయుడు, భాస్కర్‌యాదవ్, మధుసూదన్ రెడ్డి, శ్రీరామ్, జీఎస్ గోపి, అజయ్, శ్యాంసుదర్ తదితరులు పాల్గొన్నారు.



గోపాల్‌పేటలో..



వనపర్తిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



పెన్నంచర్లలో..



వనపర్తిలోని కోర్టు ఆవరణలో..



కొత్తకోటలో..



పెద్దమందడిలో..



వనపర్తిలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో..



ఖిల్లాఘనపురంలో..



అప్పారెడ్డిపల్లిలో..



గోపల్‌దిన్నెలో..



చిన్నంబావిలో..



అమరచింతలో..



వనపర్తి పట్టణంలో సీపీఐ నాయకులు



కేతేపల్లిలో..

భగవద్గీత చదివితే మానసిక ప్రశాంతత

కొత్తకోట రూరల్: ప్రతి ఒక్కరూ భగవద్గీత చదివితే మనస్సుకు ప్రశాంత లభిస్తుందని త్రైత సిద్ధాంత సేవాసమితి మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి అన్నారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి, హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ కేంద్రంలో భగవద్గీత, అనుబంధ గ్రంథాలను ప్రచారం చేశారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు ఎంతో గొప్ప వ్యక్తని, ఆధ్యాత్మికంలో చక్రవర్తి అని కొనియాడారు. దేశంలో ఇంత వరకు అద్వైత, విశిష్టాద్వైత, ద్వైత అనే సిద్ధాంతాలు హిందూ మతంతో ఉన్నాయని వివరించారు. భగవద్గీతలోని పురుషోత్తమ ప్రాప్తి యోగ అధ్యాయంలోని 16, 17 శ్లోక ఆధారంగా జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనే మూడు ఆత్మల విధానంలో వివరించడంతో చాలా గొప్పగా త్రైత సిద్ధాంత భగవద్గీత వివరం రాశారన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణ, జహంగీర్, భాస్కర్‌రెడ్డి, వేణు, రాములు, మాసన్న, శేఖర్‌రెడ్డి, శివ, మంజుల, పద్మ, పెబ్బేరు త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి సభ్యులు ఉన్నారు.



భగవద్గీత గ్రంథాలను ప్రచారం చేస్తున్న సేవాసమితి సభ్యులు

అంబలి కేంద్రం ప్రారంభం

కొల్లాపూర్: పట్టణంలోని పోస్టాఫీసు ఎదుట రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబలికేంద్రాన్ని ఆదివారం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మహిమూదాబేగం ప్రారంభించారు. కార్యక్రమంలో రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, కౌన్సిలర్లు నర్సింహ్మారావు, శ్రీదేవిగౌతం, రహీం పాష, రమ్యకుమారి, డాక్టర్ రాముడుయాదవ్, శ్రీలక్ష్మీయాదవ్, మేకల శిరీష యాదవ్ ఉన్నారు.

విహారయాత్రకు బయలుదేరిన విద్యార్థులు

కేటీదొడ్డి: పాఠశాలలు రూపురేఖలు మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంశ్రీ పథకం ఉపయోగపడుతుందని హెచ్ఎం రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని నందిన్నె జిల్లా పరిషత్ పాఠశాల ఎడ్యుకేషనల్ టూర్‌లో భాగంగా స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు విహార యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధికి పీఎంశ్రీ అనే పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, సైన్స్, లైబ్రరీల ఏర్పాటుకు పిజికల్ ఫిట్‌నెస్ వంటి అదనపు సదుపాయాలు కల్పించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేష్, లక్ష్మన్‌గౌడు, జయరాజ్, వెంకట్రాములు, నర్సింహులు, అమరేష్‌బాబు, జాన్ ఉన్నారు.



కళాభవన్ ఏర్పాటు చేయాలి

ఆత్మకూర్: పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాభవన్ ఏర్పాటు చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి దళిత సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఆదివారం ఆత్మకూర్‌లో అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేతో పలు సమస్యలను విన్నవించారు. బస్టాండ్ నుంచి ఎస్సీ కాలనీ వరకు సీసీరోడ్డు వేయాలని, ఇందిరానగర్, ఎస్సీకాలనీలో కమ్యూనిటీ భవనాలను నిర్మించాలని, ఎస్సీ కాలనీలోఉన్న ప్రభుత్వ పాఠశాలను పదో తరగతి వరకు పునరుద్ధడంతో పాటు తరగతి గదుల నిర్మాణం త్వరతగతిన పూర్తి చేయాలని విన్నవించారు. అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర గీత కార్మిక డిపార్ట్‌మెంట్ చైర్మన్ కేశం నాగరాజుగౌడ్, చైర్ పర్సన్ గాయత్రి, మాజీఎంపీపీ శ్రీధర్‌గౌడ్, దళితసంఘాల రాష్ట్ర నాయకులు అజ్జపాగ లక్ష్మణ్, గాలిపంపు శ్రీను, కిషోర్, ఈర్లదిన్నె శ్రీను, బాలమణ్యం, పాపారాయుడు, మాసన్న, కర్రె శ్రీను, దండు శ్రీను, జానకీరాం, కురుమూర్తి, బాలకిష్టయ్య, లింగన్న, బోరెల్లి రాము, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతిపత్రం ఇస్తున్న దళిత సంఘాల నాయకులు

అందని 'మనఊరు మనబడి' బిల్లులు

- ఆందోళనలో కాంట్రాక్టర్లు
- కొత్త ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలైనా అంతే..



అప్పారెడ్డిపల్లిలో పూర్తయిన డైనింగ్ హాల్ నిర్మాణం



ఖిల్లాఘనపురం బాలుర ఉన్నత పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులు

ఖిల్లాఘనపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన మన ఊరు మన బడి పథకంలో చేపట్టిన పనులకు బిల్లులు రాక కాంట్రాక్టర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు గాను ప్రభుత్వం రాష్ట్రంలో విడతల వారీగా పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. కానీ మొదటి విడతలో చేపట్టిన పనులకు ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో బిల్లులు రాకపోవడంతో పనులు చేసిన వారు కొత్త ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందా అంటూ ఆశగా ఎదురు చూస్తున్నారు.

15 పాఠశాలలు ఎంపిక

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి కోసం తీసుకొచ్చిన మన ఊరు మన బడి పథకంలో మొదటి విడతలో ఖిల్లాఘనపురం మండలంలో 15 పాఠశాలలను ఎంపిక చేశారు. అందులో మూడు ఉన్నత, రెండు ప్రాథమికోన్నత, 10 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో ఇప్పటి వరకు మొత్తం 10 పాఠశాలల్లో పనులు పూర్తి చేశారని, మరో 5 పాఠశాలల్లో 80 శాతం పనులు పూర్తయినట్లు ఏఈఈ తెలిపారు.

కాంట్రాక్టర్ల ఆందోళన

మండలంలో 15 పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, గోడల మరమ్మతు తదితర పనులు చేసేందుకు గాను ప్రభుత్వం మొత్తం రూ.4.55 కోట్ల నిధులు మంజూరు చేసింది. కానీ ఇప్పటి వరకు పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు రూ.2.10 కోట్ల బిల్లులు మాత్రమే అందాయి. మిగతా బిల్లుల కోసం ఎదురు కాంట్రాక్టర్లు చూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తయిన వెంటనే అయినా విడుదల అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వానికి నివేదించాం



మండలంలో మొత్తం 15 పాఠశాలల్లో మన ఊరు మనబడి పనులు చేపట్టాం. ఉప్పరిపల్లిలో మినహా దాదాపుగా అన్ని పాఠశాలల్లో పనులు చివరి దశకు వచ్చాయి. ఇప్పటి వరకు మొత్తం రూ.2.10 కోట్ల బిల్లులు వచ్చాయి. మిగతా పనులకు సంబంధించి బిల్లులు చేసి ప్రభుత్వానికి నివేదించాం. నిధులు విడుదల అయిన వెంటనే పనులు చేపట్టిన వారికి ఇవ్వడం జరుగుతుంది.

– సాయిరెడ్డి, విద్యాశాఖ ఏఈఈ, ఖిల్లాఘనపురం

కడుకుంట్లలో బీజేపీ ఇంటింటి ప్రచారం



కడుకుంట్లలో..



నియామక పత్రం అందుకుంటున్న పరమేష్ నాయక్

పెబ్బేరు రూరల్: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా ఆదివారం బీజేపీ మండల ఇన్‌చార్జి పెద్దిరాజు ఆధ్వర్యంలో వనపర్తి మండలంలోని కడుకుంట్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలన కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో జీపీ వెంకటేష్‌యాదవ్, వాకిటి సుదర్శన్, వెంకటేష్‌నాయక్, చిలుక నవీన్‌సాగర్, రాము, దొడ్డుపల్లి శ్రీను, చింతకాయల అంజి, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండలంలోని ప్రతి గ్రామంలో బీజేపీ బలోపేతానికి నిరంతరం కృషిచేస్తానని బీజేపీ ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు పరమేష్‌నాయక్ అన్నారు. ఆదివారం వనపర్తిలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నారాయణ, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రవినాయక్ ఆధ్వర్యంలో పరమేష్‌నాయక్‌ను మండల అధ్యక్షుడిగా నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతు తనపై నమ్మకంతో మండల బాధ్యతలను అప్పగించడంతో జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక నుంచి ప్రతి గ్రామంలో పర్యటించి పార్టీని బలోపేతం చేయడంతో పాటుగా త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. దేశంలో మూడో సారి నరేంద్రమోదీని ప్రధానమంత్రిగా చేసేందుకు తమ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీతారాములు, ఆశన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి గాయాలు

పెబ్బేరు రూరల్: కారు, బైకును ఢీకొట్టడంతో బైక్‌పై వెళ్తున్న వ్యక్తికి గాయాలయిన ఘటన పెబ్బేరు మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెబ్బేరు మండలంలోని పాతపల్లికి చెందిన రామంజనేయులు మోటారు బైక్‌పై బస్టాండ్ వైపు వెళ్తుండగా.. ప్రభుత్వ ఆస్పత్రి వద్ద యూటర్న్ చేస్తుండగా కొత్తకోట బైపాస్ వైపు నుంచి వస్తున్న కారు బైకును ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న ఆంజనేయులు కింద పడి కాలుకు గాయాలయ్యాయి. బాధితుడి బావ శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.